

# నాకు నచ్చిన నా కథ

ఈ కథ నాకు ఎందుకు నచ్చింది అన్న ప్రశ్నకు నా సమాధానం ఇది:

ఒక రచయిత మనస్సులో వున్న భావాలను ఎంత ప్రయత్నించినా 70 శాతానికి మించి పేపర్‌మీదకు తీసుకు రావటం కష్టం. కాని ఈ రచనలో అంతకుమించి తీసుకువచ్చానన్న తృప్తి వుంది. నాకు మొదట్నుంచీ 'సెంటిమెంట్' అంటే చాలా యిష్టం. ఈ కథలో సెంటిమెంట్‌ను చిత్రించటంలో కృతకృత్యుడ్నయానని నా నమ్మకం.

ఈ నాటి కథాసాహిత్యం రెండు మూడేళ్ళ క్రితంవరకూ బాగా, చాలా బాగా కూడా వుంది. ఏడెనిమిదేళ్ళ క్రితం చాలా మంచికథలు వచ్చాయి. గత రెండు మూడేళ్ళుగా చెదురుగా ఒకటీ అరా మంచి కథలు వస్తోన్నా, చిత్తశుద్ధితో రాసిన కథలు రావటంలేదు. రచయితలు నిలబడలేకపోతున్నారు. తేలిగ్గా రాయటంపట్ల ఆసక్తి ఎక్కువయింది. కథారచన ఒక ధ్యేయంగా, దీక్షగా రాసేవాళ్ళు కనబడటంలేదు. వస్తువుమీదకన్న పాపులారిటీమీద క్రేజ్ కనబడుతుంది. వైవిధ్యం తక్కువగా వుంటోంది.

—కొమ్మూరి వేణుగోపాలరావు

# మర మనిషి

జనరల్ హాస్పటల్ మార్చ్యుయరీ రూమ్‌లో ఎటాప్సి జరుగుతోంది. పాథాలజీ ప్రొఫెసర్ శ్రీధర్ చకచక బాడిని డిసెక్ట్‌చేసివేస్తూ తాను గమనిస్తూన్న అంశాన్ని చుట్టూ గుమిగూడివున్న విద్యార్థులకు మహోత్సాహంగా చెప్పుకు పోతున్నాడు. ఆనాటి అసిస్టెంట్ పాత్ర నిర్వహిస్తున్న ఓ విద్యార్థిని గబగబ నోట్స్ రాసేస్తోంది.

"చూడండి. ఈ ఏంటీబయాటిక్ ఎరాలో సిఫిలిస్ యింతగా జీర్ణించుకు

పోయిన కేసులు అరుదు. అపూర్వంకూడా. ఈ కిడ్నీమీద చూడండి ఎలా పేచెస్ ఏర్పడ్డాయో. మీరందరూ ఫీలవ్వండి-కన్‌సిస్టెన్సీ ఎంత ఫరమ్‌గా వుందో, ఐసే యిటీజ్ వుడ్‌హర్డ్ ఇదిగో లివర్ బ్రెయిన్ యుటిరస్ యు ఫీల్ ది లింఫ్‌గ్లాండ్స్ హియర్. టిపికల్ షాట్ ఎపియరెన్స్ వాట్ ఎ వండర్‌ఫుల్ పెరిషియరీ స్టేజ్ యిటీజ్ !"

మరో గంటకి ఎటాప్సీ పూర్తయింది. తాను జాగ్రత్తగా బయటకు తీసిన శరీర భాగాలన్నీ బాక్సులో భద్రంచేసి మ్యూజియంలో ఎరేంజి చేయమని అసిస్టెంట్లకి పురమాయించి, వాష్‌బేసిన్ దగ్గర శుభ్రంగా చేతులు వాష్‌చేసుకుని బయటకి వచ్చాడు శ్రీధర్.

మార్చ్యుయరీ బయట, కాంపౌండ్‌లో ఆ చనిపోయిన స్త్రీ తాలూకు మనుషులు కాబోలు - అయిదారుగురు చెట్లక్రింద కూర్చుని కనబడ్డారు. 'ఆ శవంకోసం కాబోలు....' అనుకున్నాడు శ్రీధర్. అదిప్పుడు తీసుకుపోయి స్మశానంలో భూపతనం చేస్తేనేగాని యీ అమాయక మానవులకూ, ఆ చనిపోయిన మనిషి తాలూకు ఆత్మకూ శాంతి లభించదు కాబోలు. వింత మానవులు. అయినా ఆ దేహంలోని సారమంతా తనే లాగేశాడు. అని తన మ్యూజియంలో భద్రపరచ బడి వుంటాయి. ఎందుకూ పనికిరాని మిగతా డొల్లనే వాళ్ళు కర్మాదులకు వినియోగించుకోవాలి.

అతను దేముడ్ని నమ్మడు. మూఢనమ్మకాల నేమీ దరికి చేరనివ్వడు. వాద స్త్రాలకూ, చాందసభావాలకూ సంబంధించిన ఏ కిరణలేశమూ అతనిపై ప్రసరిం చదు. ఎటాచ్‌మెంట్స్ అంటారే- అతను వాటికి అతీతుడు.

తన గదికి వచ్చి మరోసారి శుభ్రంగా చేతులు కడుక్కొని భోజనం చేద్దామని క్యారియర్ విప్పబోతున్నాడు.

ఇంతలో బల్లమీద ఫోన్ మ్రోగింది. వెళ్ళి రిసీవర్ అందుకున్నాడు.

అవతలి కంఠం డాక్టర్ రమది. "డాక్టర్, కంగ్రాచ్యులేషన్స్" అన్నదామె.

"ఏమో !"

"నేను శ్రీదేవిని ఎగ్జామిన్ చేశాను. షి యీజ్ ప్రెగ్నెంట్.... ప్రైమికదా. అందులో వీక్‌గా వున్నారామె. మంచి ఫుడ్ ఇస్తూ జాగ్రత్తగా వుండాలి.... నా దగ్గరకు శ్రీదేవి వచ్చినట్లు మీకు తెలీదు కదూ! తను అనుమానిస్తున్నారట- వచ్చి పరీక్ష చెయ్యమన్నారు.... థర్డు మన్త్...."

అతని చెవులు పనిచేయటం మానేశాయి. క్షణంలో అతన్ని వెయ్యి భయాలు

చుట్టుముట్టాయి పట్టుకున్న అతని చెయ్యి కంపిస్తోంది. "మైగాడ్!" అనుకున్నాడు అప్రతిభుడై.

* * *

కారు పోర్టికోలో ఆపి, ఎదురుగా వస్తూన్న శ్రీదేవివంక చూడకుండా మౌనంగా గదిలోకి వెళ్ళి సోఫాలో కూలబడ్డాడు శ్రీధర్.

అత నలా చేస్తాడని ఆమె ముందే వూహించి వుంటుంది. ఒక నిమిషం మెదలకుండా వూరుకుని, తరువాత నెమ్మదిగా అతని వెనక్కి వచ్చి నిలబడింది.

"ఈ వార్త మీలో కలవరపాటు కలిగించింది కదూ!"

అతను తలతిప్పి ఆమెవంక భావశూన్యంగా చూశాడు. అతని చూపులు ఎప్పుడూ అంతే. ఎప్పుడో కాని అవి భావస్ఫోరకంగా వుండవు.

"కూర్చో చెబుతాను" అన్నాడు మొదట. భార్యను శాంతపర్చాలనే ఉద్దేశం.

"ఫర్వాలేదు, చెప్పండి." అంది నిలబడే.

"అలాకాదు కూర్చో."

శ్రీదేవి ఎదురుగా వున్న సోఫాలో ఆసీనురాలై ప్రశ్నార్థకంగా చూసింది.

"చూడు శ్రీదేవీ!" సానునయంగా ప్రారంభించాడు ఆమె పెనిమిటి, మెడికల్ కాలేజిలో ప్రొఫెసర్, భౌతికవాది అయిన శ్రీధర్. "నేను చెప్పే విషయాలు విని కలతపడకు. మన వివాహం జరిగి అయిదేళ్ళయింది. అందులో రెండు సంవత్సరాలు నా విదేశ పర్యటనలోనే గడిచిపోయింది. వృత్తిరీత్యా తొందరగానూ, దాంపత్యరీత్యా ఆలస్యంగానూ ప్రకాశించసాగిన జీవితాలు మనవి. ఇంకో రెండేళ్ళలో నేను మళ్ళీ స్టేట్స్‌కి పోవాల్సివుంది. ఈ సారి నాతోపాటు నువ్వూ వుంటావు శ్రీదేవీ! నాకు యింతవరకూ సంతానేచ్ఛ కలగలేదు. దానివల్ల అనిర్వచనీయమైన ఆనందం వూడిపడుతుందని కానీ, ఏదో సాధించగలుగుతామని గానీ భ్రమలేదు నాకు. ఈ తాపత్రయం నా కయిష్టం. ఈ బాదరబందీ యిప్పుడో పెద్ద అడ్డంకి. మనమేం వృద్ధులమైపోలేదు. ఒక్క ప్రశ్నడుగుతాను. ఈ హేపీనెస్ నశించిపోవటం నీ కంత యిష్టమా?"

శ్రీదేవి కష్టంమీద నిట్టూర్పు అణుచుకుంది. అతని మాటలు విన్నాక ఆమె హృదయక్షేత్రంలో రెండు ప్రశ్నలు ఉదయించాయి. ఒకటి - ఏది హేపీనెస్? రెండవది - అతనిదంతా యిప్పుడు ఏమిటికి చెబుతున్నాడు? అంటే యిప్పుడు వ్యవహారం చెయ్యిదాటిపోయాక.

"అంతా విన్నావుగా" అన్నట్లు చూసి "ఏమంటావు చెప్పు" అన్నాడు చివరికి ప్రొఫెసర్.

ఆమె ఎలాగో నవ్వగలిగింది. "బలేవారే. అనేందు కేముందిక?"

"ఏమీ లేదా?" అన్నాడతను నిస్పృహగా.

అతను చేతులు నలుపుకుని "యింతలో యింత ఉపద్రవం ముంచుకొస్తుందనుకోలేదు" అని గొణుక్కున్నాడు. అంత విపరీత పరిస్థితిలోనూ వచ్చిన నవ్వాపుకుని ఆమె మెల్లిగా లేచి అతని ప్రక్కకి వచ్చి కూర్చుంది. కాస్త అనునయించాలని "చూడండి మీరు" అంటూ భుజంమీద చెయ్యివేసింది.

అత నామెవైపు ముఖం తిప్పాడు. అదే భావశూన్యమైన చూపు. నిశ్చలమైన కంఠంతో అన్నాడు: "ఈ మమతలూ, మమకారాలూ, తాపత్రయాలూ నా తత్వానికి సరిపడవు శ్రీదేవీ! నాకు కావలసిందల్లా సూటైన జీవితం. అది నా చెప్పుచేతుల్లో వుంది, నే ననుకున్న మలుపులే తిరగాలి. ఆకస్మిక సంఘటనలూ, బలవంతపు బంధనలూ నా కప్రీతికరం. నేను నీకు తెలుసు. విరహాలూ, ఒకరంటే ఒకరు పడిచావటం, పటాలుమని ప్రేమ బహిరంగంగా బద్దలుకావటం, అణువులో అణువు అనీ, రక్తంలో రక్తమని, మన తాలూకు మాంసఖండమనీ బలహీనతలు పునాది వేసుకుని, వ్రేళ్ళని పాతుకుంటూ బలంగా పెరగటం, జీవిత వికాసానికవి ప్రతిబంధకం కావటం నాకు సరిపడదు. ఈ భూమ్మీద అన్నింటికంటె బలమైనది యీ బలహీనతే. ఇది యంత్రయుగం. విజ్ఞానం విప్లవరూపం ధరిస్తున్న కాలం. మేధస్సు రబ్బరులా సాగాలిగానీ తాడులా తెగిపోకూడదు శ్రీదేవీ."

ఎంత నిగ్రహించుకుందామన్నా ఆమె కన్నీటిని ఆపుకోలేకపోయింది. తరతరాల అక్షరాల్లా లిఖించగలిగే ఆ బరువైన నీటిబిందువులు, మృదువైన చెంపలమీద భారంగా జారి, మచ్చలేని ఆమె కంఠసీమమీద మచ్చలుగా ఏర్పడుతున్నాయి.

"ఏడ్చేవాళ్ళంటే నాకు మహా చిత్రం!"

"మీరు కఠినులు" అందామె గాద్గదికకంఠంతో, కొంచెం కోపంగా.

"బహుశా నిజమే" అంటూ లేచి నిలబడ్డాడు. ఇంటికి వచ్చాక అతను బట్టలైనా మార్చుకోలేదు. అలవాటు ప్రకారం కాఫీ అయినా తీసుకోలేదు. మెల్లగా కదిలి, కారిడార్‌లోకి వెళ్ళి బయటకు చూస్తూ సిగిరెట్టు వెలిగించాడు.

"ఈ కఠినత్వమే నాకు మేలుచేసిందేమో. అందుకే యీ వయసులోనే ప్రొఫెసర్‌ని కాగలిగానేమో! ప్రేమ అనే వ్యామోహాన్ని నేను కఠినంగా

ఎదురించలేకపోయివుంటే మామూలు గ్రాడ్యుయేటుగా మిగిలిపోయేవాణ్ని. నిజం నీకు తెలుసు."

ఆమె ఏమీ సమాధానం చెప్పలేదు. ఆ నిశ్శబ్దవాహినిలో ఆమె సన్నని రోదన తరంగనాదంలా వినవచ్చింది.

చలికాలం. దక్షిణ దిక్కునుండి వుండివుండి శీతలవాయువులు వీస్తున్నాయి. భూమీ, ఆకాశం ఎప్పుడో చల్లబడ్డాయి. నెమ్మది నెమ్మదిగా చీకటి ఛాయలు పృథ్వీమీద చోటుచేసుకొంటున్నాయి. ప్రొఫెసర్‌గారి బంగాళా ముందున్న చిన్ని తోటలోని గుల్‌షన్, లిల్లీ, చెంగల్వ, మాలతి, సన్నజాజి తీగెల పొదల మీదనుండి కమ్మని పరిమళాలు వ్యాపిస్తున్నాయి. అతను నిలబడిన ప్రదేశానికి దాపునే వున్న యూకలిప్టస్, కర్పూర వృక్షాలు మృదుసుగంధాన్ని విరజిమ్ము తున్నవి. హైదరాబాద్ మారేడ్‌పల్లిలో, ఏకాంత ప్రదేశంలో అతను ముచ్చటపడి కట్టించుకున్న బంగాళా అది. ముద్దులమూటగట్టే తోటా, అందులోని రకరకాల పుష్పసముదాయాలూ సెంటిమెంట్సుకు బానిసఅయిన శ్రీదేవి కృషి. ప్రొఫెసర్ శ్రీధర్ శవాలతో, శవాల తాలూకు మాంసఖండాలతో, మైక్రోస్కోప్‌లతో మాట్లాడినట్లుగా పువ్వులతో, మొక్కలతో మాట్లాడలేడు. వాటి సౌందర్యం, సౌరభం అతని నేత్రాలనూ, ఘ్రాణేంద్రియాన్నీ బొత్తిగా ఆకట్టుకోలేవు. ఇటుక, సిమెంటులతో చేసి, మొజాక్ ఫ్లోరింగ్‌తో నింపేసిన బంగాళాను మాత్రం నీట్‌గా వుంచటంలో అతను దిట్ట.

కాసేపటికి సిగిరెట్ అవతలకు విసిరేస్తూ, వెనక్కి తిరక్కుండానే అతనన్నాడు. "సాధన నా పరమలక్ష్యం. ఆ శిఖరాగ్ర అవరోహణలో యిటువంటి చిన్నచిన్న అవరోధాలు టూత్ప్రిక్‌ల లాంటివి, అవలీలగా దాటెయ్యవచ్చు, నేను చెప్పినట్లు నడుచుకుంటే. నెల తప్పింది నీకు. అంతేగా—నీ ఆరోగ్యము మంచిది కాదు. నువ్వు ఎంతవరకూ బర్త్ యివ్వగలవో నాకు అనుమానమే. ఒక పసికందు కోసం నీ ప్రాణానికి అపాయం తెచ్చుకోవటం మియర్ ఫూలిష్‌నెస్ చెప్పేది అర్థంచేసుకో. ప్రస్తుత పరిస్థితుల్లో యిది నాకు యిష్టంలేదు. సమయం మించిపోలేదు నేను డాక్టర్ని. దీన్నాపుచేయటం అసాధ్యమైన సంగతేం కాదు"

ఒక్క నిముషం కాదు ఒక్క క్షణం నిప్పులు చెలరేగే నిశ్శబ్దం. భూకంపానికి ముందు, మహాసముద్రం అల్పపు ప్రపంచాన్ని కబళించే ముందు, అగ్నిపర్వతం పగలుమని బ్రద్దలై లావాను చిమ్మరించేవరకు ఒక్క క్షణం

సంకోచించినట్లు.... నిప్పుల్ని చెరిగే శబ్దం; తరువాత పెద్ద శబ్దం.

అత నదిరిపడి వెనుదిరిగి చూశాడు.

శ్రీదేవి నేలమీద స్మృతిహీనురాలయి పడివుంది.

*   *   *   *   *

బెడ్‌లైటు వెల్తురు గదంతా మందంగా ప్రసరిస్తోంది. గోడమీద గడియారం టిక్కు టిక్కుమని చప్పుడు చేస్తోంది. పన్నెండు దాటిపోయింది.

శ్రీదేవి నిద్రపోవటంలేదు; కంఠంవరకు దుప్పటి కప్పుకుని పడుకుని, కళ్ళు మూసుకుని ఆలోచిస్తోంది. సాయంత్రం ఆ సంఘటన జరిగినప్పటినుంచీ ఆమెకు భర్తని చూస్తుంటే, అతడ్ని తలుచుకుంటూంటే వొళ్ళు జలదరిస్తోంది. హృదయ క్షేత్రంలో ఎక్కడపడితే అక్కడ అతను తన భర్తగా కాక— ఓ ప్రొఫెసర్‌గా, మరమనిషిగా సాక్షాత్కరిస్తున్నాడు. ఆమెకి రాత్రి నిదురరాదు.

కన్నీటితో తలగడను అభిషేకం చేస్తోంది. అవి యీ రాత్రి యింకిపోవు.

కనులు సగం తెరచి అతని మంచంవైపు చూసింది. ఓ ప్రక్కకి వొత్తిగిలి వున్నాడు అలవాటు ప్రకారం. గాఢనిద్రలో వున్నాడేమో!

ఈ వ్యక్తి ఎప్పుడూ యింతే. ఆ వ్యక్తి తత్వం, అతని వ్యక్తిత్వం, పోనీ స్థాయి అందుకుందామన్నా అందుకోబుద్ధి కాదు; క్రిందికి పడిపోతేనే హాయిగా వుంటుందేమో అనిపిస్తుంది.

అతని కిప్పుడు ముప్ఫయి అయిదు, ముప్ఫయి ఆరు సంవత్సరా లుంటాయి. సన్నగా పొడుగ్గా వున్నా, ఉక్కులాంటి బలమైన శరీరం. అతని చురుకైన నేత్రాలలో ఎప్పుడూ కాంతి నశించదు. అతని నిర్మలమైన ముఖంలో ఎప్పుడూ అలసట ద్యోతకం కాదు. అతని జుట్టు కొంచంకూడా రాలిపోలేదు. ఎక్కడా నెరసిపోలేదు; ఈ వయసున అతను ప్రొఫెసర్ అయ్యాడంటే— అది తేలిక సంగతేం కాదు.

చూపులు త్రిప్పుకుని శ్రీదేవి గట్టిగా కళ్ళు మూసుకుంది. అతని తల్లి కాంతమ్మ వివాహానికి పూర్వం తనతో యిలా అనేది:

"తనకు కావలసిన వస్తువును యెదుక్కోవటం వాడికి చేతకాదు. దాని విలువ గ్రహించటమూ తెలీదు. వాడు ఏకాకి అయిపోతాడేమోనని భయంగా వుంది. ఈ దీనురాలి కోరికను మన్నించి అలా కానివ్వకూడదు నువ్వు. చూడమ్మా, ఆ బండరాయి అంటే నీ కసహ్యంలేదు కదూ."

తను అభయ మిచ్చింది. వృద్ధురాలి కోరిక తీర్చింది.

పాపపుణ్యాల ప్రసక్తి వచ్చినప్పుడు శ్రీధర్ అనేవాడు. "పుణ్యం, పాపం– వీటికి నేనాట్టే ప్రాధాన్యత యివ్వను. పుట్టుకా, చావూ జీవితానికి మొదలూ, క్షయిమాకూ కావు. నాకు కావలిసింది మనుగడ. ఈ మనుగడ ఒక ఉక్కుపాత్ర అయితే ఎక్కడా నొక్కులూ, చిల్లులూ వుండకూడదు నాకు ఊహ వచ్చినదాదిగా నేను మెటీరియలిస్టని. అయితే అంతమాత్రంచేత శూన్యాన్ని, దారుణాన్ని మాత్రం కాదు. నా పరిధిలో నాకూ కొన్ని యిష్టాయిష్టాలూ, అభిరుచులూ వున్నాయి. కాని అవి మూఢనమ్మకాలు కావు. అవి నా మనసున వికాసాన్ని పెంపొందింపజేసేవి."

"ఎలాంటివి?" అన్నదామె ఎగతాళిగా.

"ఎలాంటివా? నువ్వంటే నా కిష్టం. ఈ సత్యాన్ని నేను ధిక్కరించలేను." ఈ ఊహ నాకు బాగుంటుంది– అలాంటివి."

అతడు ఆమెకు కొంత అర్థమయాడు. కొంత అర్థంకాలేదు. అర్థమయినంతవరకూ సానుభూతే పెరగలేదు. అర్థంకాని విషయాలలో జుగుప్సా కలగలేదు. అతనికి జీవితంలో భ్రమలు లేవు. ప్రేమపారాలు వల్లించడు. ఊహాలోకాలు నిర్మించుకోడు. తను పొందదలుచుకున్న లాభానికి కృషిని పణంగా ధారపోస్తాడు. అతనికి బద్ధకం లేదు. తనకి కావలసిన వస్తువుల్ని అభిమానంగా చూస్తాడు. కాని అతను 'అతి' మనిషి గాదు– 'మితి' మనిషి ఏ సమయంలోనూ హాహాకారాలు చెయ్యడు. మనిషిని ఎత్తి, కుదిపేసే ఉత్సాహం అతడి నెన్నడూ ఆవహించదు. ఏడుపులూ, మొత్తుకోళ్ళూ ఉప్పెనలాంటి ఉద్రేకాలూ అతని దృష్టిలో హాస్యాస్పదం. అతడు జీవితాన్ని తరచగలడు. తొలుచుకుంటూ పోగలడు. అనుకున్నవి సాధించగలడు. మాధుర్యాన్ని అస్వాదించగలడు కాని వాటిని చిత్రాలుగా అతీతాలుగా పరిగణించడు.

అతనిముందు శ్రీదేవి ఎన్నడూ తనహితా వెల్లి చేసుకోలేదు. బింకంగా వుండటం ఆమెకు తెలుసు. కాని ఇప్పుడు ఈరాత్రి పడుకుని ఇంటగా దుఃఖిస్తున్నదంటే, తన బాధని బహిర్గతం చేసుకున్నదంటే యిది తిరిగి యిద్దరికీ వ్యక్తిగతమైన విషయం. ఇక్కడ ప్రకర్షలకూ, ఆభిజాత్యాలకూ తావులేదు.

కాని శ్రీదేవి అనుకున్నట్లు శ్రీధర్ నిద్రపోవటంలేదు. అతను నాలోచిస్తున్నాడు. ఆలోచించి ఆలోచించి చివరి కిలా తేల్చుకున్నాడు. "పోనీ, ఆమె యిష్టప్రకారమే కానియ్."

* * *

"ఐ యామ్ సారీ డాక్టర్! దిస్ యీజ్ ఎ కేస్ అఫ్ హైడ్రోసెఫాలస్"

అంది మిడ్‌వైఫరీ ప్రొఫెసర్ రమాదేవి, ఏడు నెలల తర్వాత-అన్ని యిన్‌వెస్టిగేషన్సూ అయాక.

శ్రీధర్ కొద్దిగా చలించాడు.

"పెల్‌వీమెట్రీ ఫైండింగ్స్ ఫేవర్‌బుల్‌గా వున్నాయి. ఫీటస్ యింతవరకూ హెల్తీగా వుంది. రేర్‌కేస్ అనుకోండి. ట్రయల్ లేబర్ యిచ్చి, కుదరకపోతే క్రేనియాటమీ చేసేస్తాను. ఏమంటారు?"

శ్రీధర్ తల ఆడించాడు. కాని ఒక క్షణమాలోచించి "ట్రయల్ లేబర్ రిస్కు ఎందుకు డాక్టర్? క్రేనియాటమీతో ప్రొసీడ్ అయితే..." అన్నాడు.

"ఎందుకో డెలివరీ పాజిబుల్ అనిపిస్తోంది. శ్రీదేవి కేమీ అపాయం కలగదు. మీరు నిశ్చింతగా వుండండి" అంది ధైర్యంగా రమాదేవి.

క్రేనియాటమీ చేసి ఎలాగైనా ఫీటస్‌ని డిస్ట్రాయ్‌చెయ్యమని గట్టిగా చెబుదామనుకున్నాడు. కాని ఆమె వినిపించుకోదు గుడ్‌బై చెప్పి బయటకు వచ్చేశాడు.

* * *

సిగిరెట్‌మీద సిగిరెట్టు కాలుతోంది. నిమిషాలు నిర్దయగా తగలబడుతున్నాయి. నిమిషాలు యింత యాతనగా జరగటం అతని జీవితంలో బహుశా యిదే మొదటిసారి. శ్రీదేవి విలువ ఎంత అమూల్యమో, మనిషి ఎందుకు యంత్రం కాదో ఇప్పుడు తెలుస్తోంది.

"బాప్‌రే! హాయిగా దుఃఖపడటం చేతకానివాడు ఎంత దుఃఖజీవి!!!"

ఫోన్ గణగణ మోగింది. ఒక్క ఉదుటున రిసీవర్ అందుకున్నాడు.

"నార్మల్ డెలివరీ. మేల్ ఛైల్డ్. ఇద్దరి కండిషన్ బాగున్నది." అంది రమాదేవి నిశ్చలంగా. ఆమె అతన్ని అభినందించలేదు. ఆమె గొంతులో ఆనందం ధ్వనించలేదు. కారణం అతనికి తెలుసు.

"థ్యాంక్యూ డాక్టర్" నెమ్మదిగా అని ఫోన్ పెట్టేశాడు.

* * *

పిల్లాడి రంగు ఎరుపు. చేతులూ, కాళ్ళూ సన్నంగా పుడకల్లా వుంటాయి. దేహం గాలిలేని తిత్తిలా వేళాడుతుంది. తల తాటికాయంత వుంటుంది. ఆ తలకు తగ్గట్లు మిడిగుడ్లూ, తీరూతెన్నూలేని ముక్కూ నోరూ ఆ పిల్లాడా యింట్లో పెరుగుతున్నాడు.

వాడ్ని ఎప్పుడు చూసినా తమ పాథాలజీ మ్యూజియంలో అలాంటి స్పెసిమన్ లేదన్న సంగతి గుర్తువస్తుంది ప్రొఫెసర్ శ్రీధర్‌కి.

ఆ పిల్లాడు పెరగటమే ఒక ఆశ్చర్యం శ్రీధర్‌కి. సాధారణంగా కడుపులో వున్నప్పుడే చచ్చిపోతూ వుంటారు యిలాంటి పిల్లలు. పిండాన్ని బయటకు తియ్యటానికి దాని శిరస్సును పరికరాలతో ఛిన్నాభిన్నం చెయ్యవలసి వుంటుంది. జన్మించిన సమయానికి వీడి తల అంత మరీ పెద్దదికాకపోవటంవల్ల వాడి పుట్టుక సాధ్యమైంది. పుట్టాడు ; పెరుగుతున్నాడు ; నవ్వుతున్నాడు.

శ్రీధర్‌కి తెలుసు—వీళ్ళు బ్రతకగలిగితే వెర్రితలకాయలుగా తయారౌతారని.

అత నా బిడ్డను ఒకటి రెండుసార్లు లేబరేటరీలో వస్తువుని పరీక్షించినట్లు తీసి పరీక్షించాడు. ఎప్పుడూ ఎత్తుకుని ముద్దాడలేదు. కబుర్లు చెప్పలేదు. శ్రీదేవితో వాడి యదార్థస్థితిని గురించీ, సంభవాసంభవాల గురించి ఎప్పుడూ ప్రస్తావించలేదు.

శ్రీదేవి వాడికి 'కరుణ' అని పేరు పెట్టుకుంది.

ఆ పిల్లవాడిని గురించి పూర్తిగా కాకపోయినా కొంతయినా ఆమెకు తెలుసు. డాక్టర్ రమ చెప్పింది. అది ఓ రకం కన్‌జనిటల్ ఎనామలీ. బ్రెయిన్‌లో ఫ్లూయిడ్ పేరుకుని ఆ స్థితి దాపురిస్తుంది.

శ్రీదేవికి భగవంతుడంటే నమ్మకముంది. పాపపుణ్యాలపట్ల, కర్మసిద్ధాంతం పట్ల విశ్వాసముంది. అందుకనే 'నా పాపఫల'మని గుండెల్లో అగ్నిహోత్రాన్ని దాచివుంచింది.

ఆమె వాడ్ని క్షణం దింపదు ; ఎంత ముద్దుచేస్తోందో లెక్కలేదు; ఎన్ని కబుర్లు చెబుతుందని. ఆ బుల్లాడికి.... పోనీ ఎవరికి మాత్రం ఎలా తెలుస్తుంది—ఎన్ని కన్నీటి కణాల సముదాయమో ! తనని తాకే ఆ పెదిమలిచ్చే ముద్దు.

భర్తతో కొడుకుని గురించి ఎప్పుడూ సంప్రదించదు. ఎత్తుకోమని అడగదు. అసలు అతను చూస్తూండగా కొడుకుని ముద్దుచెయ్యదు. అతను తమ యిద్దర్నీ ఆ స్థితిలో చూడటం ఆమెకి బాగుండదు. భర్తతో ఆమె జీవితం మునుపటికన్న లోతుగానూ లేదు; ఇప్పుడు తక్కువయిందీ లేదు.

ఆమె కరుణకోసం బోలెడు బొమ్మలు కొన్నది. తనే చిన్నపిల్లగా మారి వాటిని ముందుపెట్టుకుని ఆడుతూ కూర్చునేది.

ఇంటి కెవరైనా అతిధులు వస్తే కనబడనిచ్చేదికాదు. వాడి నెత్తుకుని లోపలకు పారిపోయేది. దాచిపెట్టేసేది. ఎవరన్నా చూస్తారని అభిమానం కాదు ; కౄర సానుభూతి వాక్యాలు పలికినా, వ్యాఖ్యానించినా తనకు భగ్గుమంటుందని

ఒకసారి కరుణకు కాస్త వళ్ళు వెచ్చబడి మూలగటం ప్రారంభించాడు శ్రీదేవి కంగారుపడి భర్తదగ్గరకు గబగబా వెళ్ళింది తప్పనిసరిగా.

"బాబుకు జ్వరం వచ్చింది. ఒకసారి వచ్చి చూస్తారా?" అంది కంపిత స్వరంతో.

"పద" అని అతను లేచాడు. వాడి ప్రక్కలో కూర్చుని ఎగ్జామిన్ చేశాక "కంగారుపడకు శ్రీదేవీ! మైల్డ్ బ్రోంకైటిస్. మెడిసన్ తెప్పిస్తాను" అన్నాడు.

ఆ రోజంతా అతను కొడుకుని, ఓ డాక్టర్ పేషెంటుని చూసినట్లుగా చూశాడు.

రాత్రి ఏదో అలికిడి అయితే అతను తలతిప్పి చూశాడు. బెడ్‌లైటు వెల్తుర్లో శ్రీదేవి పిల్లాడికి పాలసీసాతో ఫీడ్‌చేస్తూ కనిపించింది. అప్రయత్నంగా గడియారం వంక చూశాడు. పన్నెండు దాటింది.

"శ్రీదేవీ! నువ్వు చేస్తున్నది కూడని పని. రాత్రి పదిదాటాక తిరిగి ఆరు గంటలదాక ఫీడ్‌చెయ్యకూడదు. మానెయ్యి" అన్నాడు.

శ్రీదేవి, చేస్తున్న పనిని ఆపి పిల్లాడ్ని ప్రక్కగా పడుకోపెట్టుకుని జోకొట్టి నిద్రపుచ్చటానికి ప్రయత్నించసాగింది. వాడు ఊరుకోవటల్లేదు. గుక్కపట్టి ఏడుస్తున్నాడు. ఇహ ఆమెకు వాణ్ని మరిపించడం సాధ్యంకాక "ఊరుకోడండి; పాలు పడతాను." అన్నది హీనస్వరంతో.

"రోజూ ఇలాగే చేస్తున్నావా?"

"ఏడుస్తూంటే పడుతున్నాను."

"చదువుకున్నదానివి అయివుండి కూడా నువ్విలా ఎందుకూ పనికిరాకుండా తయారవుతున్నావేం శ్రీదేవీ?"

ఆమె ఏమీ సమాధానం చెప్పలేదు. కాసేపటికి వాడింకా ఏడుపు తగ్గించక పోతే నిద్రాభంగ మవుతుందని, ఎత్తుకుని కారిడార్‌లోకి తీసుకువెళ్ళి అటూయిటూ తిప్పసాగింది.

రెండు రోజులకు వాడి జ్వరం తగ్గిపోయింది.

ఒకనాడు ఆమె లోపలనుండి హాల్లోకి వచ్చేసరికి నిద్రపోతూన్న పిల్లాడివంక పరీక్షగా చూస్తూ కనిపించాడు శ్రీధర్. అత నంత దీర్ఘంగా ఏమి పరిశీలిస్తున్నాడో ఆమెకి బోధపడలేదు. తన సబ్జక్టు తాలూకు ఒక స్పెసిమన్‌ని గ్రాస్ ఎపియరెన్స్ పరిశీలిస్తున్నట్లు పరిశీలిస్తున్నాడేమో! ఆమె వంటిమీద జెర్రులు పాకినట్లయింది. వెనుకనుంచి చప్పుడుగాకుండా వచ్చి "చలిగా వుంది" అంటూ సాధ్యమైనంత పూర్తిగా దుప్పటి కప్పేసింది.

అతనకోసమని అప్పుడప్పుడూ స్నేహితులు వస్తూండేవారు. "వాట్ యీజ్ దిస్ శ్రీధర్, మీ కొడుకుని చూపించరేం?" అని అడిగేవారు అందరూ.

“వాడు హెల్దీ ఛైల్డ్ కాదండీ. హైడ్రో సెఫాలస్ అని ఓ డిసీజ్ వుంది అమెరికాలో అయితే ప్రతి అయిదువందల కాన్పులకూ ఒకడు అట్లా జన్మిస్తాడు. యాదృచ్ఛికంగా మీరు ఇందర్ని చూసివుంటారు. పెద్ద తలకాయా, యింతంత గుడ్లూ, డిస్‌ప్రొపోర్షనేట్‌గా కాళ్ళూ చేతులూ....” అని ఓ లెక్చర్ యిచ్చినంత పనిచేసి “రండి చూద్దురుగాని” అంటూ లేచాడొకసారి.

“ఎందుకు లెండి” అని ఆ స్నేహితుడే ఇబ్బందిలో పడిపోయాడు.

“నోనో! ఏమీ పర్వాలేదు; రండి” అంటూ శ్రీధర్ అతన్ని లోపలకు తీసుకుపోతున్నాడు.

శ్రీదేవి యిదంతా ఆలకించింది. వళ్ళంతా తేళ్ళు ప్రాకినట్లయింది. గుండెల్లో గునపాలు గుచ్చినట్లయింది. ఏది సభ్యత? ఏది సభ్యత కాదు? పిల్లాణ్ని ఎత్తుకుని గబగబా గదిలో దూరి తలుపు గడియపెట్టింది.

“శ్రీదేవీ! తలుపు తియ్యి. స్నేహితులు వచ్చారు. అబ్బాయిని చూస్తారుట.” అన్నాడు శ్రీధర్ తలుపుకొడుతూ.

లోపలనుండి ప్రత్యుత్తరం లేదు.

“పోనీలెండి. మరెప్పుడన్నా చూడవచ్చు” అని మొహమాటపడుతున్నాడు మిత్రుడు.

గదిలో బిడ్డని పొత్తిళ్ళలో పెట్టుకుని శోకమూర్తిలా కూర్చున్న శ్రీదేవికి యీ మాటలు దూరంగా వినిపించాయి; “షి యీజ్ ఏన్ ఎడ్యుకేటెడ్ లేడీ, బట్ ఎ సెంటిమెంటల్ ఫూల్.”

పిల్లాడు యింకా కొంచం ఎదిగాడు. బోర్లా పడుతున్నాడు. అంత పెద్ద తల వేసుకుని వాడు బోర్లాపడుతుంటే శ్రీధర్ ఎడ్యుకేషనల్ ఫిల్మ్ చూస్తున్నట్టు నిలబడేవాడు.

ఓసారి పిల్లాడు ప్రక్కమీదనుంచి దొర్లి పడిపోయాడు. తలకి దెబ్బ తగిలి నెత్తురు కూడా కారింది. ఆ రోజంతా ఆమె పడిన బాధ వర్ణనాతీతం. చూసిచూసి చివరకు శ్రీధర్ అన్నాడు మందలింపుగా, “నీకు మళ్ళీ మళ్ళీ చెప్పవలసి వస్తున్నందుకు చింతిస్తున్నాను శ్రీదేవీ. అంతగా బంధాన్ని పెంచుకోవటం నీకే నష్టం.”

తల్లికీ తనయుడికీ మధ్యవుండే సంబంధబాంధవ్యాలను లాభనష్టాలత్రాసులో వేసి తూచటం చేతకాదు శ్రీదేవికి. కాని ఆమె అతన్తో వాదించదు. మౌనంగా ఊరుకుంది.

ఒకరోజు అతను పనివున్నట్లు భార్యను దగ్గరకు పిలిచి "చూడు శ్రీదేవీ. వీడి తల రోజురోజుకూ పెద్దది అవటంలేదూ!" అన్నాడు పడుకుని ఆడుకుంటున్న కొడుకును చూపిస్తూ.

శ్రీదేవి తల ఎత్తి అతని ముఖంలోకి చూసింది. ఆమె కళ్ళలోనికి ఎర్రని జీర వచ్చింది. "చూడండి మిమ్మల్నో విషయం అడుగుదామనుకుంటున్నా నెప్పట్నుంచో."

గొంతులో అంత కాఠిన్యం అతనెప్పుడూ వినలేదు. అప్రతిభుడై చూశాడు.

"ఈ పిల్లాడికి తండ్రినని మీ కెప్పటికి స్ఫురిస్తుంది!"

ఆమె జవాబుకోసం నిరీక్షించలేదు. జవాబు అక్కర్లేదు. పిల్లాణ్ని ఎత్తుకుని లోపలకు వెళ్ళిపోయింది.

అనుభూతులు ఎరుగని శ్రీధర్ అచేతనుడై నిలబడిపోయాడు.

* * * * *

చివరకు అనుకున్నంతా జరిగింది. శ్రీదేవిని విధి మళ్ళీ వెక్కిరించింది. ఇన్నాళ్ళకు క్రమంగా పిల్లాడు క్షీణించిపోసాగాడు. చూపు నిలవటం తగ్గింది. వెర్రి నవ్వు ఆగింది; ఏవేవో కాంప్లికేషన్లు-పొట్టలో, గొంతులో, మెదడులో... ఒక దుష్టక్షణాన ఫిట్స్‌లా తల విసిరేయసాగాడు. అలా మూడురోజులు తీసుకుని తీసుకుని, మరో దుష్టక్షణాన తన వికృతరూపానికి స్వస్తిచెప్పి మరో రూపాన్ని వెదుక్కుంటూ వెళ్ళిపోయాడు.

వాడి మృతదేహాన్ని వొళ్ళోపెట్టుకుని శ్రీదేవి మౌనంగా కన్నీరు కారుస్తూ కూర్చుంది. బయటకు ఒక్క మాటా అనలేదు. ఎవర్నీ నిందించలేదు.

చాలా సేపటికి అతడామెను సమీపించి "ఎంతసేపలా దుఃఖిస్తూ కూర్చుంటావు శ్రీదేవీ! వాణ్ని తీసుకుపోయి అంత్యక్రియలు జరిపిస్తాను." అన్నాడు. ఆమె ఓసారి తలఎత్తి అతని ముఖంలోకి చూసి, చేతులుజాచి శవాన్ని అందిచ్చి "తీసుకు వెళ్ళండి" అంది.

కుమారుడి మృతదేహాన్ని శ్రీధర్ రెండుచేతుల్లోనూ పొదివిపట్టుకున్నాడు. కారు దగ్గరకు తీసుకువెళ్ళి బాక్‌సీటులో పడుకోబెట్టి, స్టీరింగ్ ముందుకు వచ్చి కూర్చున్నాడు. కారు కదిలి, ఆ బంగళాను దాటిపోయింది.

మూడురోజులు శ్రీదేవి యీ లోకంలో లేదు. ఏమీ తినదు. నిద్రపోదు. ఎవరితో మాట్లాడదు. ఎందుకో ఎక్కడో అనవసరంగా అన్యాయం జరిగినట్లు లోపలినుంచి తొలిచే వ్యథ. ఆమె క్షీణించిపోతోంది.

తన తత్వానికి విరుద్ధంగా శ్రీధర్ ఆమె ప్రక్కన గంటలతరబడి కూర్చుని ఓదార్చాడు. ఆమె మనసుకు ఉల్లాసం కలుగజేయాలని, ఉన్ముఖతపర్చాలని ఆరాటపడ్డాడు. చివరికన్నాడు— "దుఃఖాన్ని మనం పరమ శత్రువులా చూడాలి. ఈ సత్యం తెలుసుకో."

ఇంట్లో ఏ మూలకిపోయినా, ఏ గదిలో అడుగుపెట్టినా— ఆమెకా రూపమే ప్రత్యక్షమవుతుంది. పెద్ద తలకాయా, చిన్న చేతులూ, కాళ్ళూ, గట్టిగా పలుకలేని నోరూ

ఆ నోరు జాలిగా "అమ్మా! అమ్మా!!" అని పిలుస్తున్నట్లు వినిపిస్తుంది. ఆమె గుండెల్లో తుపాకిగుళ్ళు దిగబడతాయి.

"నేను నోచుకోలేదు; నేను నోచుకోలేదు" అని వాపోతుంది.

ఆ మందినోరు యిలా అంటుంది. "అమ్మా! యిది నా తప్పా? మరి ఎందుకేం యీ శిక్ష?"

"బాబూ యీ శిక్ష నీకు కాదు, నాకు. అసలిది శిక్ష కానేకాదు— నా పంట, నా అదృష్టం."

నోరు అంటుంది: "పోన్లే అమ్మా! నేను వెళ్ళిపోవటమే మంచిది. బ్రతికి అందరి వికృతపు చూపులు నా మీద పడటంకన్నా:"

"వాళ్ళని కాల్చేస్తాను. వాళ్ళని శపిస్తాను. వాళ్ళ అంతు చూస్తాను."

నోరు అంటుంది. "కాదులే అమ్మా! నా కోసం నువ్వు యిరుకు జీవితం అనుభవించట మెందుకు?"

"అయ్యో! నేనెంత కిరాతకురాల్ని? నేనే అలా పుట్టివుంటే నా జీవితం ఏమయివుండేది?"

ఆమె ఆలోచనలతో, సంఘర్షణలతో, దహించే విషాదంతో అలిసి అలిసి సొమ్మసిల్లి పోయేది.

"మైగాడ్! పూర్వులు చెప్పింది నిజమే. నరక మున్నది" అని సిగరెట్లు తగలబెట్టేవాడు శ్రీధర్.

* * *

పాథాలజీ మ్యూజియంలో మిగతా స్పెసిమన్స్ అన్నీ ఒక ఎత్తూ, శ్రీధర్ కొత్తగా అమర్చిన హైడ్రోసెఫాలస్ స్పెసిమన్ ఒక ఎత్తూ.

"కన్‌జనిటల్ హైడ్రోసెఫాలస్ సర్వ సాధారణంగా యిన్‌ట్రాయుటెరైన్ లైఫ్‌తోనే ఫీటస్ చచ్చిపోతుంది. దిస్ యీజ్ ఏ రేర్ కండిషన్. అయిదు

నెలల వరకూ జీవించాడు," అని ప్రొఫెసర్ శ్రీధర్ విద్యార్థులకి చూపించాడు.

అతనికి సెంటిమెంట్లు లేవు. మూఢనమ్మకాలు అంతకంటె లేవు. అయినా ఆ స్పెసిమెన్ అంటే అత్యంతాభిమానం. అసలు రోజూ ఓ గంట మ్యూజియంలో గడపటం అతని అభ్యాసం. అందులో తిరుగాడుతూ సరిగ్గా దాని దగ్గరికి వచ్చేసరికి అప్రయత్నంగా ఆగిపోయేవాడు. అయిదునిమిషాలు అలాగే నిలబడిపోయేవాడు. అతని కళ్ళు తదేకంగా దానిని వీక్షిస్తూ వుండేవి. పార్మలిన్‌లో తేలుతున్న ఆ పెద్ద తలకాయగల చిన్న శరీరం అతని హృదయంలో రోజురోజుకూ స్థావరం ఏర్పరచుకోసాగింది.

దానిచెంత నిల్చుంటే అతని హృదయం స్పందించినట్లు వుండేది. శరీరం చమర్చేది. అక్కడ ప్రదర్శనకు వుంచబడిన పదార్థం, సైన్సుని విరజిమ్మే ఆ ఉపయుక్త వస్తువు తన రక్తంలో రక్తం, తన బొమికలో బొమిక, తనలో ఓ అంగం.

ఈ రకం అర్ద్రభావాలు తన నావహిస్తున్నాయని అతనికి మొదట్లో తెలిసేది కాదు. అంతా యాంత్రికంగా జరిగిపోతూందనుకునేవాడు. కాని యీ హృదయ స్పందన, చురుక్ చురుక్‌మనే ఆవేశం తను ఏదో అజ్ఞాతశక్తికి లోబడిపోతున్నాననీ, తనని ఎవరో జయిస్తున్నారనీ అతను గ్రహించాడు సిగ్గుపడ్డాడు... ఇహనుంచీ ఆ ప్రదేశంలో ఆగకూడదనుకున్నాడు. అక్కడ్నుంచి గబగబా ముందుకు నడిచి వెళ్ళిపోవటానికి ప్రయత్నించేవాడు. కాని అతని పాదాలు అతను చెప్పినట్లు వినటం మానేశాయి. అక్కడకు చేరుకునేసరికి చటుక్కున ఆగేవి. వెంటనే కళ్లు అటు తిరగటం, తదేకంగా తిలకించటం అధవా మానవప్రయత్నం జయించి ఎప్పుడైనా అతను ముందుకు సాగిపోయినా ఏదో ఒక నెపంతో తిరిగి అటు నెట్టుకుంటూ వెళ్ళేవి పాదాలు. అతనీ బాధ భరించలేక అసలు మ్యూజియం హాలులోకి అడుగుపెట్టకూడదని నిశ్చయించి, అందుకు ప్రయత్నించాడు. కాని కనీసం ఒక్క రోజుకూడా అతనా ప్రయత్నంలో సఫలీకృతుడు కాలేకపోయాడు. అక్కడికి వెళ్ళకూడదనుకున్నకొద్దీ మనసదే పరిగెత్తేది. గుండెను ఆ మ్యూజియం హాలు కళ్ళాలువేసి లాగుతున్నట్లు అయేది. ఈ నిగ్రహం ఆ ఆకర్షణతో చివరి కతన్ని బలహీనత కమ్మేసేది. కళ్ళు మూసుకుని అలసటగా 'బాప్‌రే' అనుకునేవాడు. అతనికి తెలియకుండానే ఎప్పుడో అతని కళ్ళూ, కాళ్లూ వాటిపని అవి చేసేవి.

ఇలాంటి అవస్థ జీవితంలో మునుపెన్నడూ లేదు. అతన్లో పెద్ద యుద్ధం

మొదలయింది. అంతర్యుద్ధం. తనతో తను పోరాడుతున్నాడు. తనమీద తను పళ్ళు కొరుకుతున్నాడు. కత్తులతో యుడిపిస్తున్నాడు.

మొదటి విజ్ఞానాభిరుచి, తదుపరి యుద్ధం, తదనంతరం అభిమానం, ఆ తర్వాత ఆకర్షణ, అటుపైన మమకారం, వెర్రిభ్రమ, పిదప ఏకత్వం – ఒకదాని వెనుక ఒకటి విరుచుకుపడ్తూ అతన్ని కుదిపి కదిపిపారేస్తున్నాయి. ఆ ఆకృతి ఒక్కొక్కసారి నిద్రలోకూడా ప్రత్యక్షమవుతుంది. అస్పష్టంగా కలవరిస్తున్నాడు.

శ్రీదేవి తన పరిధినుంచి యువతలకు వచ్చి అతన్లో వచ్చిన చిత్రమైన మార్పుని గ్రహించేసరికి రోజులూ, వారాలూ కూడా గడిచాయి.

ఒకరోజు అతను ప్రక్కమీద పడుకుని పైకి చూస్తున్నాడు. పక్కన అలికిడి అయింది; అతనికి తెలియలేదు. శ్రీదేవి వచ్చి అతని పక్కన కూర్చుని, అతన్ని స్పర్శించేదాకా అసలు గ్రహించలేదు.

ఉలికిపడి ఆమెవంక చూసేసరికి "చెప్పండి" అంది మృదుకంఠంతో.

"ఏమిటి ?"

"మీలో ఏదో మార్పు వచ్చింది. దేనికో బాధపడుతున్నారు. మనిషి చిక్కిపోయారు. ముఖంలోని కాంతికూడా నశించింది. పరధ్యానంగా ఉంటున్నారు. కలవరిస్తున్నారు. ఇదంతా దేనికని?" తన చేయి అతని వక్షస్థలంపై వుంచి ఎంతో ఆదరపూర్వకంగా అడిగింది.

అతను విస్మితుడయ్యాడు. "నిజంగానా ? నిజంగా నాలో అంత మార్పు వచ్చిందా ?"

"ప్రపంచ చరిత్రలోనే విశిష్టమైన సంగతి. నిజంగా మీలో అంత మార్పు వచ్చింది. నా కళ్ళని నేను నమ్మలేకుండా వున్నాను."

"కారణం నాకూ స్పష్టంగా తెలీదు శ్రీదేవీ !"

"పోనీ నాకు కారణం చెప్పవద్దుగానీ, మీరు మాత్రం మామూలుగా వుండండి. నా విశ్వాసాలను చెదరగొట్టే బలహీనతలు రెచ్చగొట్టకండి."

అతనామె కళ్ళలోకి చూస్తూ చాలాసేపు ఊరుకున్నాడు. "శ్రీదేవీ ! ఒక్క ప్రశ్న అడిగేదీ ?" అన్నాడు తర్వాత.

"అడగండి."

"నేను చాలా ఎబ్బెట్టు మనిషినా ?"

ఆమె అదరిపడి అతని ముఖంలోకి చూసింది. అతని ఛాతీమీద మృదువుగా రాస్తూన్న ఆమె చెయ్యి ఆగిపోయింది.

"నువ్వు నన్ను ద్వేషించిన సమయాలూ, ఏవగించుకున్న సన్నివేశాలూ చాలా వున్నాయా."

ఆమె చటుక్కున లేచివచ్చింది. ప్రభూ ఇది ప్రశ్న కాదు. ధనుర్విముక్త విశిఖం.

కాని తమాయించుకుని ప్రాధేయపూర్వకంగా అంది. "మీ రెప్పుడూ నన్నిలా అడగరనుకున్నాను. ఇలాంటి సమయం రాదనుకున్నాను మీ ప్రవర్తననూ, శిక్షణనూ అన్నీ సహించానుగానీ యీ ప్రశ్నను మాత్రం సహించలేను; ఇప్పుడే కాదు. నేను చచ్చిపోయేలోగా ఎప్పుడూ నన్నీప్రశ్న వేయవద్దు, క్షమించండి. మనసు గాయపరిస్తే" అని లేచి అక్కడ్నుంచి వెళ్ళిపోయింది.

అతను నిట్టూర్చాడు. శ్రీదేవికి తను చేసినపని తెలీదు. తెలిస్తే ఏం జరుగుతుంది? అగ్నిపర్వతం బ్రద్దలవుతుందా?

* * *

ఒక మహావిలయం సంభవిస్తున్నది. భూమి బీటలు బారుతోంది. బ్రద్దలవుతున్నది. అగ్నిపర్వతాలు మంటలు ఎగచిమ్ముతున్నాయి. లావాని విరచిమ్మేస్తున్నాయి. సముద్రాలు పొంగి ప్రపంచాన్ని కబళించివేస్తున్నాయి. తుఫానులు చెలరేగుతున్నాయి. జ్వాలలు, మాడ్చి మసిచేసే వేడి, ప్రపంచపు పొలిమేరకు గిరవాటువేసే సుడిగాలి, ప్రవాహాలను సృష్టించే కుంభవృష్టి, అధఃపాతాళానికి త్రోసేసే భూకంపం

కెవ్వుమని కేక పెట్టాడు.

కిటికీలోంచి గగనవీధుల్లోకి తిలకిస్తున్న శ్రీదేవి పరుగెత్తుకువచ్చింది. "ఏమండీ? ఏమయింది?" అని అడుగుతోంది ఆత్రృతగా, ముఖంమీదికి వంగి.

అతనికి శరీరమంతా ముచ్చెమటలు పోసేశాయి. గజగజమని వణుకుతున్నాడు. శ్రీదేవి కంఠం మరో లోకంనుండి వినిపించినట్లయింది. బలవంతంగా కళ్ళు తెరిచాడు.

"ఏమండీ ఎలావుంది?" అతని ముఖంమీద శ్రీదేవి ముఖం.

"ఏదో కల వచ్చింది శ్రీదేవీ! సర్వనాశనం జరిగిందిట." అన్నాడు బలహీనంగా.

ఆమె వదనమండలం నీలిమేఘాలతో నిండిపోయింది. "మీరు ఎక్కువగా ఆలోచిస్తున్నారు. అందుకే "

కాసిని క్షణాలు మౌనంగా గడిచాయి.

"వారం రోజులయింది కదూ నేను మంచమెక్కి ?"

తల ఊపింది.

"అబ్బా, యింతకాలం నేనెప్పుడూ జబ్బుపడలేదు అందుకేనేమో "

"ఊఁ ?"

"అందుకేనేమో ఆలోచనలు—"

"మీరలా విసుగు చెందకూడదు. ఇంకో రెండురోజులు పూర్తి విశ్రాంతి తీసుకుంటేనేగాని మీరు మామూలు మనిషి కాలేరు."

"మామూలు మనిషి" అతని పెదాలపై చిరునవ్వు ఉదయించింది.

"ఎందుకు నవ్వుతున్నారు."

"అనుమానం వచ్చిందిలే."

"దేన్ని గురించి ?"

అతనికేం చెప్పాలో తోచక "మళ్ళీ మామూలు మనిషిని అవుతానా కానా అని !"

ఆమె కాళ్ళక్రింద భూమి కదలినట్లయింది. "అలా అనకండి" అంది డగ్గుత్తికతో.

"శ్రీదేవీ !" అని పిలిచాడు.

"ఊఁ !"

"అటు బయటకు చూడు."

ఆమెకి అర్థంగాక "ఏముందండీ అక్కడ ?" అని ప్రశ్నించింది.

"కావలసినంత వుంది. అస్తమించే సూర్యబింబాన్ని కప్పేసిన మేఘాలు, నన్ను చూసి నవ్వే గాలి, వెక్కిరించే వృక్షసమూహాలు."

శ్రీదేవికి గుండె బరువెక్కింది. దుఃఖం ఉప్పెనలా ముంచుకువచ్చింది.

"అబ్బా ! అలా మాట్లాడకండి బాబూ. మీకు పుణ్యముంటుంది." ఆమె గొంతు పూడిపోయింది.

మళ్ళీ నిశ్శబ్దం.

శ్రీదేవి కాస్త సంకోచిస్తూనే "ఇవాళ శనివారం కదూ. ఈ సాయంత్రం నేను దేవాలయానికి వెళ్దామనుకున్నాను. వెళ్ళిరమ్మంటారా ?" అని అడిగింది తలవంచుకుని,

"వెళ్ళిరా, సంకోచం దేనికి ?"

"మీరు ఇంట్లో ఒంటరిగా వుండాలని "

"పర్వాలేదు శ్రీదేవీ; తగ్గిపోయిందిగా."

"వారం రోజులయింది కదూ నేను మంచమెక్కి ?"

తల ఊపింది

"అబ్బా, యింతకాలం నేనెప్పుడూ జబ్బుపడలేదు అందుకేనేమో

"ఊ ?"

"అందుకేనేమో ఆలోచనలు—"

"మీరలా విసుగు చెందకూడదు. ఇంకో రెండురోజులు పూర్తి విశ్రాంతి తీసుకుంటేనేగాని మీరు మామూలు మనిషి కాలేరు."

"మామూలు మనిషి" అతని పెదాలపై చిరునవ్వు ఉదయించింది.

"ఎందుకు నవ్వుతున్నారు."

"అనుమానం వచ్చిందిలే."

"దేన్ని గురించి ?"

అతనికేం చెప్పాలో తోచక "మళ్ళీ మామూలు మనిషిని అవుతానా కానా అని !"

ఆమె కాళ్ళక్రింద భూమి కదలినట్లయింది. "అలా అనకండి" అంది డగ్గుత్తికతో.

"శ్రీదేవీ !" అని పిలిచాడు.

"ఊ !"

"అటు బయటకు చూడు."

ఆమెకి అర్థంగాక "ఏముందండీ అక్కడ ?" అని ప్రశ్నించింది.

"కావలసినంత వుంది. అస్తమించే సూర్యబింబాన్ని కప్పేసిన మేఘాలు, నన్ను చూసి నవ్వే గాలి, వెక్కిరించే వృక్షసమూహాలు."

శ్రీదేవికి గుండె బరువెక్కింది. దుఃఖం ఉప్పెనలా ముంచుకువచ్చింది.

"అబ్బా ! అలా మాట్లాడకండి బాబూ. మీకు పుణ్యముంటుంది." ఆమె గొంతు పూడిపోయింది.

మళ్ళీ నిశ్శబ్దం.

శ్రీదేవి కాస్త సంకోచిస్తూనే "ఇవాళ శనివారం కదూ. ఈ సాయంత్రం నేను దేవాలయానికి వెళ్దామనుకున్నాను. వెళ్ళిరమ్మంటారా ?" అని అడిగింది తలవంచుకుని,

"వెళ్ళిరా, సంకోచం దేనికి ?"

"మీరు ఇంట్లో ఒంటరిగా వుండాలని "

"పర్వాలేదు శ్రీదేవీ; తగ్గిపోయిందిగా "

"సరే. కాని మీరింకా నీరసంగానే వున్నారు. మంచంమీదనుంచి లేవవద్దు సుమా! నేను గంటలో వచ్చేస్తాను" అని శ్రీదేవి మరీమరీ చెప్పి బయల్దేరింది.

నిముషం వెనుక నిముషం గడిచింది. శ్రీధర్‌కి యిహ మంచంమీద పడుకో బుద్ధికాలేదు. నెమ్మదిగా లేచి కూర్చున్నాడు. వర్యాలేదు. తేలిగ్గానే వుందని పించింది. నిలబడ్డాడు బాగానే వున్నట్లు తోచింది. మెల్లిగా నడిచి కారిడార్‌లోకి వచ్చి గోడకి ఆనుకున్నాడు.

ఆకాశాన చిక్కగా మేఘాలు అలుముకుంటున్నాయి. పశ్చిమాద్రిన సూర్య బింబం పూర్తిగా మూసుకుపోయింది. వర్షం వచ్చే సూచనలు కనబడుతున్నాయి. శ్రీదేవి కాలినడకన వెళ్ళింది. తిరిగివచ్చేసరికి తడిసిపోతుందేమో! అతని మనసు ఆరాటపడ్డది.

అక్కడే నిలబడి యిలాంటి సమయంలో, యిలాంటి వాతావరణంలోనే తను

"పిల్లాడ్ని పుట్టనివ్వను" అనే అర్థం ధ్వనించేటట్లు చెప్పాడు.

పుట్టనూ పుట్టాడు; కాస్త పెరగనూ పెరిగాడు; నశించనూ నశించాడు.

"కాదు. నశించలేదు" ఏదో కంఠం కర్కశంగా అరిచినట్లయింది.

అతను ఉలికిపడ్డాడు. అవును. వాడి శరీరం నశించలేదు. తన వృత్తికోసం కళ్ళముందు వుంచుకున్నాడు. కాని యీ వృత్తికి నిర్వచనం వేరు. ఇది సరసత వున్న మనిషియొక్క వృత్తికాదు.

"నేను నశించలేదు నాన్నా. నేను నశించలేదు. నన్ను బంధించారు. లోషన్‌లో ముంచారు. అద్దాలగుండా అంతా చూస్తున్నారు. నా పెద్ద తలకాయ వాళ్ళ చూపులతో చిల్లులు పడుతోంది."

వారంరోజులు! అబ్బ! ఇంతకాలం గడిచిపోయింది. ఈ జీవితం తన శరీరాన్ని బంధించివేసింది. ఇన్నాళ్ళు తను ఎలా భరించాడు? ఎలా జీవించాడు?

ఆశ్చర్యం కాదు. అతని కంటినుండి రక్తపుచుక్కలవంటి నీటి బిందువులు రాలాయి.

"నువ్వు రాయివి, బండరాయివి."

మనసు పొమ్మని శాసిస్తోంది.

"శక్తిలేదు. శక్తిలేదు."

"అందుకే నువ్వు రాయివి, బండరాయివి."

"సరే   కాని మీరింకా నీరసంగానే వున్నారు. మంచంమీదనుంచి లేవవద్దు సుమా! నేను గంటలో వచ్చేస్తాను" అని శ్రీదేవి మరీమరీ చెప్పి బయల్దేరింది.

నిముషం వెనుక నిముషం గడిచింది. శ్రీధర్‌కి యిహ మంచంమీద పడుకో బుద్ధికాలేదు. నెమ్మదిగా లేచి కూర్చున్నాడు. వర్స్వాలేదు. తేలిగ్గానే వుందని పించింది. నిలబడ్డాడు. బాగానే వున్నట్లు తోచింది. మెల్లిగా వడిచి కారిడార్‌లోకి వచ్చి గోడకి ఆనుకున్నాడు.

ఆకాశాన చిక్కగా మేఘాలు అలుముకుంటున్నాయి. పశ్చిమాద్రిన సూర్య బింబం పూర్తిగా మూసుకుపోయింది. వర్షం వచ్చే సూచనలు కనబడుతున్నాయి.

శ్రీదేవి కాలినడకన వెళ్ళింది. తిరిగివచ్చేసరికి తడిసిపోతుందేమో! అతని మనసు ఆరాటపడ్డది.

అక్కడే నిలబడి యిలాంటి సమయంలో, యిలాంటి వాతావరణంలోనే తను....

"పిల్లాడ్ని పుట్టనివ్వను" అనే అర్థం ధ్వనించేటట్లు చెప్పాడు.

పుట్టనూ పుట్టాడు; కాస్త పెరగనూ పెరిగాడు; నశించనూ నశించాడు.

"కాదు. నశించలేదు" ఏదో కంఠం కర్కశంగా అరిచినట్లయింది.

అతను ఉలికిపడ్డాడు. అవును. వాడి శరీరం నశించలేదు. తన వృత్తికోసం కళ్ళముందు వుంచుకున్నాడు. కాని యీ వృత్తికి నిర్వచనం వేరు. ఇది సరసత వున్న మనిషియొక్క వృత్తికాదు.

"నేను నశించలేదు నాన్నా. నేను నశించలేదు. నన్ను బంధించారు. లోషన్‌లో ముంచారు. అద్దాలగుండా అంతా చూస్తున్నారు. నా పెద్ద తలకాయ వాళ్ళ చూపులతో చిల్లులు పడుతోంది."

వారంరోజులు....! అబ్బ! ఇంతకాలం గడిచిపోయింది. ఈ జీవితం తన శరీరాన్ని బంధించివేసింది. ఇన్నాళ్ళు.... తను.... ఎలా భరించాడు? ఎలా జీవించాడు?

ఆశ్చర్యం కాదు. అతని కంటినుండి రక్తపుచుక్కలవంటి నీటి బిందువులు రాలాయి.

"నువ్వు రాయివి, బండరాయివి."

మనసు పొమ్మని శాసిస్తోంది.

"శక్తిలేదు  శక్తిలేదు."

"అందుకే నువ్వు రాయివి, బండరాయివి."

"జ్వరంగా వుంది. శక్తి చాలదు."

"చావవులే, రాళ్ళకి చావులేదుగా."

"రాళ్ళకి చావులేదుగా."

కాళ్ళూ, మనసూ ఏకమైనాయి; మస్తిష్కం పనిచేయటం మానేసింది. అంత చలిలోనూ చమటుస్తున్నాడు. "పోతాను, పోతాను."

....బంగళా పోర్టికోలోంచి ఎంబాసిడర్ కారు కదిలింది.

* * *

మ్యూజియంలోకి అడుగుపెట్టి, గోడకున్న స్విచ్ నొక్కాడు. హాలు హాలంతా విద్యుత్ వెలుగుతో నిండిపోయింది.

అదిగో తన.... అదిగో....! రెండడుగులు వేశాడు.

హఠాత్తుగా లైట్లు ఆరిపోయాయి. కరెంటు పోయినట్లుంది. అంతా చీకటి! గాఢాంధకారం. ఏమీ కనబడ్లేదు.

"బాబూ! ఎక్కడా!!!" హృదయం మూలిగింది.

"ఇదిగో నాన్నా. ఇక్కడ, ఇక్కడ నన్ను బంధించారు. ఊపిరాట్టంలేదు."

"ఒక్క నిముషం. వస్తున్నా బాబూ." సెంటిమెంట్లకి అతీతులు ప్రొఫెసర్ శ్రీధర్. అడుగులు వేస్తున్నాడు తడుముకుంటూ, తడబడుతూ.

ఆ కారుచీకటిలో అతనిచుట్టూ అనేక రోగాలతాలూకు విచిత్ర, భయంకర చిహ్నాలూ స్త్రీలవి, పసిపాపలవి, వృద్ధులవి, గుండెజబ్బువి, కాన్సర్‌వి, క్షయ వ్యాధివి, సిఫిలిస్‌వి, ప్రైమరీస్.... వందలు. వందలు.... అతని సేకరణ.... మానసిక ఆస్తి....

"నాన్నా! నాన్నా! ఇక్కడ నాన్నా."

అతన్ని అన్నివైపులనుంచీ పిలుస్తున్నట్లుగా వుంది. అన్ని దిక్కులనుండీ వినిపిస్తోంది. దారి తెలియటల్లేదు. ప్రక్కకి పోతున్నాడు, ముందుకి పోతున్నాడు...

టక్....టక్....టక్ అడుగుల చప్పుడు.

"ఎవరది?" ఆగి అరిచాడు. తన అడుగుల సవ్వడే యింత భయాన్ని కలిగించాయా? అంతా నిశ్శబ్దం. మళ్ళీ కదిలాడు.

"నాన్నా! నాన్నా!!!"

పిలుపు జాలిగా, దీనంగా రక్తాన్ని పిండుతూ.

ఎవరిదో నవ్వు.

"ఎవరది?" మళ్ళీ అరిచాడు.

"ఇక్కడ నాన్నా! ఇక్కడ నాన్నా!!"

చేరుకున్నాడు. చేతులు ముందుకు చాచి అక్కడున్న గ్లాస్‌జార్‌ని తడిమాడు. అవుననే నమ్మకం కుదిరింది.

"నువ్వేనా నాన్నా!"

"అవును, నాన్నా!"

అనుకోకుండా అతని చేతులు దాన్ని పైకెత్తాయి; చాలా బరువుగావుంది. దాన్ని దగ్గరకు తీసుకోవాలనీ, కావిలించుకోవాలనీ ఆరాటం; చేతులు వణుకుతున్నాయి.

అంతకంతకూ దాని బరువు ఎక్కువవుతోంది. చేతులకు శక్తి చాలటంలేదు.

గుండెకి అదుముకుంటున్నాడు.చేతులపని అయిపోయింది.అవి దాహపున్నాయి.

ధగేల్‌మని చప్పుడు. "బాబూ!" అన్న అరుపులు వెర్రిగా.

దీపాలు వెలిగాయి. నిలబడి వొణికిపోతూన్న శ్రీధర్‌కి కనిపించింది- ముక్కలు చెక్కలుగా క్రిందపడివున్న గాజుపాత్రా, నలువైపులా కారిపోయిన ఫార్మలిన్, అందులో అప్పుడే చనిపోయినట్లు నిశ్చింతగా పడివున్న విచిత్రపు మాంసపుముద్ద ....

శ్రీధర్ వొంగి కొడుకుని చేతుల్లోకి తీసుకున్నాడు. ఆ శరీరంవంక ఒక నిముషం తదేకంగా చూశాడు. "నీకు న్యాయంచేస్తాను." ఆరాటం మనసు ఉరకలువేసింది. అలా పిల్లవాడ్ని ఎత్తి భుజాలమీద వేసుకుని బయటకి నడిచాడు.

మ్యూజియంలోని ఒక స్పెసిమన్‌ని ఉన్మాదిలా కారులో పెట్టుకుంటూన్న ప్రొఫెసర్‌ని విచిత్రంగా చూస్తూ నిలబడ్డారు. అటెండరూ, వాచ్‌మేనూ. కారు కదిలి స్మశానంవైపు దారితీసింది.

* * *

కసితీరా కరువుతీరా అంతా చెప్పేసి భార్య వడిలో తలదూర్చి ఏడ్చేస్తున్నాడు శ్రీధర్. ఎంత హాయిగా వుంది ఏడుపు? ఎంత సుఖం!? శ్రీదేవి అతని జుట్టులోకి వేళ్ళుపోనిచ్చి రాస్తూ, మూగగా అశ్రుధారలు విడుస్తోంది.

రవ్వంతకూడా దాచకుండా అంతా చెప్పేశాడతను.

"శ్రీదేవీ! నేను మంచినాన్నని కావాలనివుంది. నేను మంచినాన్నని కావాలి." ఈనాడు పరిస్థితి యిలా పరిణమించకపోతే, యీ మార్పు సంభవించకపోతే తను చెప్పబోయే విషయాన్ని యిలా చెప్పేది! "నాకు ఎబార్షన్ చేయించండి."

కాని ఇప్పుడు ఇది వేరు. ఇది కొత్త చిగుళ్ళు. "మీకోరిక మరో ఏడు నెలల్లో" అతని చెవిదగ్గర మధుర మంజులమైన షెహనాయి వినిపించింది.

———